ఎంపీడీవోగా సత్యం బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సత్యం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎంపీడీవోల నియామకం నిర్వహించింది. ఇందులో భాగంగా సీతంపేటలో డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన సత్యం కు పదోన్నతి కల్పించి పార్వతిపురం ఎంపీడీవోగా నియమించింది. దీంతో బుధవారం అయినా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపీడీవోగా విధుల్లోకి చేరిన సత్యంకు కార్యాలయ సిబ్బంది, ఏవో, పంచాయితీ కార్యదర్శులు, ఇతర అధికారులు, ఏపీవో, ఏపీఎం, ఈఓపిఆర్డి, కార్యదర్శిలు తదితరులు పుష్పగుచుమిచ్చి అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు ఎఫ్ఎసి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన రమేష్ కురుప మండల ఈఓపిఆర్డిగా వెళ్లారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు

స్పెషల్ డిప్యూటి కలెక్టర్ డాక్టర్ ధర్మచంద్రారెడ్డి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: జిల్లాలో బలహీన వర్గాలు, మధ్యతరగతి కుటుంబాల అవసరాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని స్పెషల్ డిప్యూటి కలెక్టర్ డాక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయ పిజిఆర్ఎస్ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం అంగీకార్ అమలుపై అవగాహనా కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధానంపై ప్రతి ఒకరు చైతన్యవంతులు కావాలని పేర్కొన్నారు. అందరికీ గృహ నిర్మాణం అనే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం అమలులో భాగంగా అంగీకార్ విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిన ఉండాలని అన్నారు.పట్టణ గృహ నిర్మాణంలో స్థోమత, స్థిరత్వంపై ప్రభుత్వం దృష్టి పెడుతుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- అర్బన్ 2.0 పట్టణ ప్రజల విభిన్న గృహ అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన నాలుగు పద్ధతుల ద్వారా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన అంగీకార్ 2025 కరపత్రికలు, గోడ పత్రికలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం మున్సిపల్ కమిషనర్, ఏపీ టిట్కో పిడి గృహ నిర్మాణ సంస్థ డిఈ, బిఎల్ సి, ఏహెచ్‌పిసి ఎల్టిసిలు, ఏమినిటీ సెక్రెటరీలు, జిల్లా సిఎల్టిసి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో అసంతృప్తి

జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కొమరాడ : ఆసుపత్రిలో రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆస్పత్రిలో వైద్యులు అందుబాటు లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ యశ్వంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం కొమరాడ మండల కేంద్రంలో సుమోటో సర్టిఫికెట్లు తనిఖీపై మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుమోటా క్యాస్ట్ సర్టిఫికెట్ల, ముటేషన్లు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ సక్రమంగా చేసి పూర్తిస్థాయి నిర్ధారణ జరిగిన తర్వాత మాత్రమే మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్ల దారుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. అనంతరం కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక దనిఖీ చేశారు. తనకి సమయంలో వైద్యులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఓపి ఎవరు చూస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. ఓపి చూసే సమయంలో డాక్టర్ అందుబాటులో ఉండాలి తప్ప ఇలా విధులకు హాజరు కాకపోతే హాస్పిటల్ కి వచ్చే రోగులు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఆస్పత్రిలో రోగులకు పొందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరీక్షలు చేసే గజతోపాటు మందులు నిల్వ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి రోగులకు అవసరమైన అన్ని మందులు ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పడకలు పరిసర ప్రాంతాలను పరిశీలించేశారు. అనంతరం బయట పడి వేసిన వేస్ట్ మెటీరియల్ను పద్ధతి ప్రకారంగా సేకరణ జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సూదులు ఇంజక్షన్లు ఒకదానిలోన కాటన్ రక్తపు మరకలు అయిన వాటిని ఒక దానిలోన ప్లాస్టిక్ వ్యర్థాలను ఒక దానిలో నిల్వ చేయకపోవడం అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో వైద్యులు ఎప్పుడూ ఉండాలని ఇద్దరు వైద్యులు ఒకలు ఫీల్డ్‌కి వెళ్ళినప్పటికీ మరో డాక్టర్ రోగులకు అందు బాటులో ఉంటూ ఓపి వైద్యశాల సక్రమంగా అందించాలని స్పష్టం చేశారు. అనంతరం కొమరాడ తాహసిల్దార్ కార్యాలయము సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న సమస్యలపై ఆరా తీశారు. రేవు నీ శాఖలో పెండింగ్మ ఉన్న టేషన్లు పలు ధ్రువీకరణ పత్రాలపై అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ శాఖలో ఎటువంటి పెండింగులు లేకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కొమరాడ తహసిల్దార్ సిహెచ్ సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బోర్డు స్కూల్ విద్యార్థులకు నగదు, బహుమతులు అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక ఎం ఆర్ సి ప్రాంగణంలోగల బోర్డు స్కూల్ (ఎంపి ఎలిమెంటరీ స్కూల్) చదివి అకాడమిక్, మంచి ప్రతిభ సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. సీతానగరంకు చెందిన మాజీసర్పంచ్ లంక రాములు జ్ఞాపకార్థం అతనిభార్య లంక లక్ష్మీ, కుమారులు లంక శ్రీనివాసరావు, లంక రమేష్, రిటైర్డ్ పిఈఓ సుంకరి అప్పారావులు ఈనగదు బహుమతులను అందజేశారు. పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికీ వేయి రూపాయలు చొప్పున మూడు వేల రూపాయలు అందజేశారు. ప్రతిఏటా అందజేస్తా మని శ్రీనివాసరావు, రమేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ పాఠశాలలో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు లంక కుటుంబ సభ్యులు నగదు బహుమతులు అందజేయడం పట్ల హెచ్ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం పెద్దూరు గ్రామపంచాయతీ, బొంగుదు గూడ గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ ప్రోగ్రామ్ను ఎలా జరుగుతుందో చూడడానికి సెంట్రల్ టీం విజిట్ అనేది జరిగింది అన్నారు. సదరు కార్యక్రమంలో ఢిల్లీ నుండి కేంద్ర ప్రభుత్వ అబ్జర్వర్ రాహుల్ కురాన, బొంగుదు గూడ గ్రామానికి సందర్శించడం జరిగింది. సదరు కార్యక్రమంలో ఆది కర్మ యోగ అభియాన్ కింద గిరిజనులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన గ్రామానికి అవసరమయ్యే అన్ని రకాల కనీసం అవసరాలను కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ ద్వారా లబ్ధిదారులకు అందజేస్తుందని అన్నారు. సదరు స్కీంను అందరూ గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది సదర కార్యక్రమంలో వారితో పాటు కోటి బాబు, డిప్యూటీ ఎంపీడీవో బి.రామకృష్ణ, అందరు సచివాలయాల సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ పాండురంగారావు, పాల్గున్నారు.

విద్యార్థులకు క్రీడా వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర -సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ఏపీ జెన్‌కో ఇంజనీర్లు పలు పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థులకు వివిధ రకాలైన క్రీడా వస్తువులను పంపిణీ చేశారు. జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా జెన్‌కో ఇంజనీరింగ్ అసోసియేషన్ తరపున స్థానిక జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల, యూసీఐఎం హాస్టల్ విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, రింగ్ టెన్నిస్ తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు బాతగా చదువుకొని మంచి ఉన్నత లక్ష్యాలకు చేరాలని ఇంజినీర్లు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు ఏపీ జెన్‌కో ఇంజనీరింగ్ సంఘంకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో ఈఈ రాజేంద్రప్రసాద్, ఏడీఈలు శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

సువర్ణముఖీనదిలో నీటి ఉధృతికి కొట్టుకుపోయిన నాటుబండి, జత ఎడ్లు

రైతు సామంతుల సత్యం కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర -సీతానగరం : మండలంలోని సీతానగరం కమలాతోటకు చెందిన సామంతుల సత్యంనాయుడు తనరెండు ఎడ్లను పొలానికి తోలుకొని వెళ్లేందుకు సువర్ణముఖినదిని దాటుతుండగా ఒక్కసారి వచ్చిన వరదనీటిఉద్ధృతికి నాటుబండి, జతఎడ్లు కొట్టుకుపోయాయి. వెంటనే సత్యంనాయుడు

ప్రమాదంనుండి బయటపడ్డారు. నాటుబండి, జతఎడ్లను నీటి ప్రవాహం కొంతదూరం కొట్టుకొని వెళ్ళిపోయింది. విషయం తెలుసు కున్న వెంటనే స్థానికులు పెద్దఎత్తున నది వద్దకు చేరుకొని గాలించగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయంరేవుకు కొద్దిదూరంలో అవురు గడ్డిపక్కన మృతిచెందిన రెండు ఎడ్లు కనిపించాయిఉన్నాయి. స్థానికుల మృతి చెందిన ఎడ్లను, విరిగిన నాటు బండిని ట్రాక్టర్ల సాయంతో వాటిని ఒడ్డుకు చేర్చారు. కుటుంబాన్ని పోషిస్తున్న లక్షా 80వేల రూపాయల విలువచేసే ఎడ్లు కళ్ళముందే మృతి చెందటంతో రైతును, ఆయన కుటుంబాన్ని ఓదార్చడం ఎవరితరం కాలేదు.సీతానగరంకు చెందిన నాయకులు, రైతులు, తోటి రైతులు,బంధువులు పెద్ద ఎత్తున పరామర్శ చేశారు.మృతిచెందిన పశువులను, నీటిలో మునిగిన నాటుబండిని స్థానికులు ట్రాక్టర్ల ద్వారా బయటకు తీశారు.సమాచారాన్ని తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ వైద్యులు ఎస్ రామారావు,సిబ్బందివిచ్చేసి పోస్ట్ మార్టం నిర్వహించారు. అనంతరం నదికి ప్రక్కనే జెసిబితో గుమ్ములను త్రవ్వి ఉప్పు వేసి పాతిపెట్టారు. రైతుకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం పరిశీలించి మానవతా దృక్పథంతో ఆదుకునే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ వైశాలికు, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత దృష్టికి స్థానిక పత్రిక ప్రతినిధులు కోరారు. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులు సంఘటన స్థలంను పరిశీలించారు. నివేదికను జిల్లా అధికారులకు నివేదిస్తామని తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రమాదవశాత్తు రెండు ఎడ్లు మరణించడంతో రైతును ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర కూడా స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని స్థానిక నాయకులు, ప్రజలు, రైతులు కోరుతున్నారు.

సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని, అప్పయ్య పేట గ్రామాలను పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి బుదవారం ఆకస్మికంగా సందర్శించిరి. అప్పయ్యపేటలో సుమోటు ధృవీకరణ పత్రాలు వెరిఫికేషన్ చేసితిరి. రైతులతో మాట్లాదారు. కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ప్రసన్నకుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఉమామహేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, విఆర్ఓ సింహాచలం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి

విశాలాంధ్ర-సీతానగరం : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేల రూపాయలు వెంటనే కౌలు రైతులకు జమ చేయాలని, నూతన కౌలు చట్టం తీసుకురావాలనిఏపీ కౌలు రైతు సంఘం నాయకులుడిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి మాట్లాడుతూ నూతన కౌలు చట్టం తెస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది, పాత చట్టం దుర్మార్గమైనదని, ఆలోపాలను సవరిస్తామని, తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాము, ఎ.శంకర్రావు, ఆర్ శ్రీనివాసరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

మోడీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-కొయ్యూరు : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలో శరభన్నపాలెం జిటిడబ్ల్యూఏ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.అప్పలనాయుడు మొక్కను సోమవారం నాటారు. నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మహా గని మొక్కను నాటడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, రమేష్, వీరబాబు, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

70 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్టు

ముంప ఎస్సై శంకర్‌రావు వెల్లడి

విశాలాంధ్ర-కొయ్యూరు : నాటుసారా తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వ్యక్తిని అదుపు లోకి తీసుకొని సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పంప ఎస్సై శంకర్రావు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. నాటు సారా తయారుచేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని తమకు ముందస్తు సమాచారంమేరకు తమ సిబ్బందితో దాడి చేసి పిట్లం రాంబాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 70 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వ్యక్తిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ అన్నారు. చట్ట వ్యతిరేకమైన మద్యం తయారీ రవాణా అమ్మకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్ల యితే పోలీసులకు అందివ్వాలని ఎస్సై శంకర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడీ కేంద్రంలో 'పోషన్ మహా' కార్యక్రమం

విశాలాంధ్ర-ఎటపాక : మండలంలోని కొత్తూరు నారాయణపురంలో అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీలలో నిర్వహించే పోషన్ మహా అనేది పోషకాహార లోపాలను తగ్గించడం, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కౌమారదశలో ఉన్న బాలికల పోషకాహారాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమే పోషన్ మహా కార్యక్రమనీ సూపర్ వైజర్ రాద అన్నారు. సమగ్ర పోషకాహార మద్దతును అందిస్తుంది. పోషణ్ అభియాన్ పోషణ్ మాహ అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో జరిగే ఒక కార్యక్రమం అన్నారు.

రెవెన్యూ అధికారికి గోమంగి మండల సాధన సమితి వినతి

విశాలాంధ్ర-పెదబయలు : బుధవారం గోమంగి మండల సాధన సమితి. ఆధ్వర్యంలో గోమంగిలో మండలం ఏర్పాటుకు కృషి చేయాలని, మండలాధికారులకు తహసిల్దార్ ఎంపీడీవోలకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ మా నుంచి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి గోమంగిలో మండలం ఏర్పాటు కొరకు మేము కూడా అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని, మా తరపున ప్రభుత్వానికి లెటర్స్ కూడా పంపిస్తామని హామీ ఇచ్చారు గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూ గోమంగిని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని, అనేక ఉద్యమాలు నడిచిందని, గోమంగి మండలం ఏర్పడితే 17 పంచాయతీల విద్య, వైద్యం, మారుమూల ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని, మండలం ఏర్పాటుకు తమ వంతు సహకారం పూర్తిగా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెదబయలు జడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు, మాజీ ఎంపీపీ జెర్సింగి సూర్యనారాయణ, కొమ్మా అనంత పద్మనాభం, గుల్లేలు మాజీ సర్పంచ్, సొగెని నాగరాజు, మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం, మాజీ ఎంపీటీసీ పోయిబా కృష్ణారావు కోరటివ్ చైర్మన్ నారంజీ ప్రసాద్ టిడిపి నాయకులు త్రినాధ్ వైఎస్ఆర్సిపి నాయకులుకొమ్మ బాలరాజు,సిదెరి లక్ష్మీ నాయుడు, బత్తిరి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం రాసగుప్ప గ్రామస్తుల ఆవేదన

- రాసుకుప్ప గ్రామానికిత్రాగునీరు సదుపాయం కల్పించాలి
- పీసా కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్

విశాలాంధ-పెదబయలు : మండలంలో కుంతర్ల పంచాయతీలోని రాసగుప్ప గ్రామంలో సుమారుగా 30 గడపలు ఉండగా, ఇప్పటివరకు గ్రామంలో మంచినీటి సౌకర్యం లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని దాసగుప్ప గ్రామానికి తక్షణమే మంచినీటి సదుపాయం కల్పించాలని పీసా కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంచి నీరు కావాలంటే కొండలు దాటుకొని వెళ్లాల్సిందేనని, స్కూల్ పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించాలన్న మంచినీరు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ముసలివారు, గర్భిణీ స్త్రీలు ఊటగడ్డకు వెళ్లలేక వాగు నీరు తాగుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు ఈ సమస్యపై అధికారులకు అనేకమార్లు తెలియజేశాము కానీ తగినటువంటి పరిష్కారం జరగలేదని కావున జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, సంబంధిత అధికారులు స్పందించి రాసగుప్ప గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మణుగూరు బాపూజీ, రవీంద్ర, పాంగి కోటేశ్వరరావు సూర్యకాంతం, పాంగి కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రదానమంత్రి బీమా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : హుకుంపేట మండలం అమరు గ్రామానికి చెందిన పాంగి రాధా, ఓల్డ్ బెడ్డ గ్రామానికి పాంగి సొన్న, సిద్ధిపుట్టు గ్రామానికి చెందిన జేజి గంగరాజు సహజ మరణం పొందగా, వారి నామీని కుటుంబ సభ్యులకు బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పియమ్ జెజెవై కేంద్ర ప్రభుత్వం భీమా ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం జనని సురక్షా క్యాంపైన్ జూలై 1 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లా వారీగా 430 గ్రామ పంచాయతీల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎల్ డి యమ్ మాతు నాయుడు అన్నారు. చనిపోయి వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మరణించిన వెంటనే బ్యాంక్ ఆఫ్ బరోడా వారు సత్వరం స్పందించారని, జిల్లా కలెక్టర్, ఎల్డియమ్, బ్యాంకు ఆఫ్ బరోడా వారి సహ కారంతో భీమా చెక్ అందిందన్నారు. చెక్కు పంపిణిలో హుకుంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ డి నాగేశ్వరరావు ఉన్నారు.

జీసీసీ హమాలీలకు దసరా బోనస్ ఇవ్వాలి

- హమాలీలకు కూలి డబ్బులు సకాలంలో అకౌంట్లో జమ చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి పండుబాబు

విశాలాంధ్ర-బ్యూరో పాడేరు : రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సంస్థ గోడౌన్ నందు బియ్యం, ఇతర సరకులు ఎగుమతి దిగుమతిచేస్తున్న జీసీసీ హమాలీలకు దసరా బోనస్ ఇవ్వాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి పండుబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరాకు బోనస్ ,స్వీట్ బాక్స్ ఇవ్వడం జరుగుతుందని, అందువలన అక్టోబర్ 2వ తేదీన దసరా పండుగ వస్తున్నందున అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న మొత్తం కళాసిల అందరికీ బోనస్, స్వీట్ బాక్స్, డబ్బులు ఇచ్చేల హెడ్ ఆఫీస్ తో సంప్రదింపు చేసి కళాశీలకు వెంటనే దసరా ముందుగానే బోనస్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.క్రిందటి సంవత్సరం దసరాకు ఇవ్వవలసిన యూనిఫామ్ ఇప్పటికీ ఇవ్వలేదని,ఈ విషయంలో చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదన్నారు.అధికారులు స్పందించి వెంటనే దసరా ముందుగా బట్టలు కూడా హమాలీలకు అందించాలన్నారు. అమాలీలకు సకాలంలో కూలీ డబ్బులు తమ అకౌంట్లో జమ చేయకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పది, ఇంటర్ విద్యార్థుల శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయండి

జిల్లా విద్యాశాఖ అధికారి బ్రమ్మాజీ రావు ఆదేశం

విశాలాంధ్ర-కొయ్యూరు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పది, ఇంటర్ విద్యార్థులు ఈ ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రమ్మాజిరావు అన్నారు. కొయ్యూరు మండలం కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలను డిఈఓ బ్రహ్మాజీరావు మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విద్యశాఖ ఉన్నతాధికార్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిఈఓ పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నిర్వహిస్తున్న క్వార్టర్లీ పరీక్షలను పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. పూర్తిస్థాయిలో సిబ్బంది హాజరు ఉండటం పట్ల డిఈఓ ఉన్నత పాఠశాల హెచ్ఎం గాంధీ మాష్టర్, సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిబ్బందితో డిఈఓ మాట్లాడుతూ ఈ ఏడాది పది, ఇంటర్మీడియట్ తరగతులలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటి నుండే కృషి చేయాలని ఆదేశించారు. పది పబ్లిక్ కావటంతో ప్రత్యేక క్లాస్‌ల నిర్వహణతో విద్యార్థులకు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఏడాది చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాఠ్యాంశాలు పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. ఇంటర్‌కు పూర్తిస్థాయి ఫ్యాకల్టీ లేరని తెలపగా పెదవలస నుంచి ఇక్కడ ఫ్యాకల్టీగా మాకాడా రాజశేఖర్‌ను పాలోయింగ్ ఫ్యాకల్టీగా నియమించి మిగతా సబ్జెక్టులకు స్థానిక ఉన్నత పాఠశాల సబ్జెక్టు టీచర్స్‌తోనే చెప్పించాలని డిఈఓ ఆదేశించారు. అలా అదనపు సబ్జెక్టులను బోధించిన టీచర్స్ కు ఇంక్రిమెంట్ ఇస్తామని డిఈఓ ప్రకటించారు. డిఈఓ సందర్శనలో ఉన్నత పాఠశాల హెచ్ఎం గాంధీ మాష్టర్, రాజశేఖర్, సహోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల జీవనాధార పంట పొలాలకు దేవరపల్లి క్వారీతో ముప్పు...!



విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: గిరిజనుల ప్రధాన జీవనాధారమైన తమ పచ్చని పంట పొలాలకు దేవరపల్లి క్వారీ తో ముప్పు పొంచివునట్లు కురిడి మెట్ట, కొత్తబు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దేవరపల్లి క్వారీ నిర్వహణ సమయంలో అనేక ఇబ్బందులు తల్లెతిన నేపథ్యంలో తమ రెండు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున సమష్టి కృషితో ఉద్యమం చేసి నేపథ్యంలో క్వారీ ఆగడంతో ఊరట పొందినట్టు చెప్పారు. ప్రస్తుతానికి పచ్చగా పంట పొలాలు ఉన్నాయని, క్వారీ తవ్వకాలు మొదలైటతే మళ్లీ తమ పంటలు పాడవుతాయని ఆందోళన వ్యక్తపరిచారు. గతంలో ఈ క్వారీ తవ్వే సమయంలో పలువురు మృతి చెందారని, పలు ఇల్లు ధ్వంసం అయ్యాయని గుర్తు చేశారు. క్వారీ తవ్వకాలు ఆగిపోవడంతో ఇబ్బందులు ఉండవని భావించి, కాయ కష్టం చేసి ఏదో చిన్నపాటి ఇండ్లు నిర్మించుకున్నామని, ఇప్పుడు మళ్లీ తవ్వకాలు జరిగితే తమ ఇల్లు ధ్వంసం అవుతాయని ఆవేదన వ్యక్తపరిచారు. క్వారీ బ్లాస్టింగ్ నేపథ్యంలో ఇంటి గోడలు కూడా బద్దలు అయన విషయాలు, జరిగిన నష్టాన్ని గతంలో తాము అధికార్ల దృష్టికి తీసుకొని వెళ్లి, సాక్షాలు కూడా వున్న నేపథ్యంలో అప్పట్లో ఆందోళన, మరణాలు, ఇంటి గోడల పగుళ్లు తదితర అంశాల దృశ్య, పంట పొలాలకు బ్లాస్టింగ్ చేసిన సమయంలో రాళు పడి పంట సాగు చేయడానికి భూమి అనువుగా లేని నేపథ్యంలో ఒకింత అధికార్లు వెనక్కి తగ్గి సుమారు ఏడాది పాటు తాత్కాలికంగా క్వారీ బ్లాస్టింగ్ నిలిపేశారనీ ఇప్పుడు లోపాయికార ఒప్పందంతో మళ్లీ అక్రమ మైనింగ్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు. క్వారీ యాజమాన్యం అధికారులు, కొంతమంది పోలీసులతో కుమ్మకై రెండు గ్రామాల పెద్ద మనుషులు, యువకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి భయాందోళనకు గురిచేస్తున్నట్టు చెప్పారు. క్వారీ తవ్వకాలకు అడ్డు పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరిస్తు న్నారని, చట్టాల కోసం తెలియక పోతే నోరు మూసుకొని ఉండాలి అంటూ, పూర్తి అనుమతులు ఉన్నట్లు పోలీసులు చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తునట్లు కొంతమంది యువకులు మీడియా ప్రతినిధుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత నష్టం జరుగుతున్నా, క్వారీ యజమాని గిరిజనుడై ఉండి గిరిజనేతరులతో కుమ్మకై, మా రెండు గ్రామాల ప్రజ సమస్యలు పక్కన పెట్టి వారి స్వార్థ ప్రయోజనాలకోసం మమ్మల్ని బలి పశువు చేయడం ఏమిటని స్థానిక గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దేవరాపల్లి క్వారీ తవ్వకాల అంశం మళ్ళీ ఏడాది తరువాత తెర మీదకు రావడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని వాపోయారు. ప్రజల శ్రేయసు కోరి క్వారీ తవ్వకాలు ఏడాదిపాటు ఎలాగైతే నిలిపివేశారొ ఇప్పుడు శాశ్వతంగా నిలిపివేసేందుకు ప్రభుత్వ పెద్దలు, అధికారులు కృషి చేయాలని కోరారు. లేకుంటే గిరిజన ప్రజానీకమంతా ఏకతాటిపైకి వచ్చి క్వారీ తవ్వకాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

నారి స్వశక్తి కుటుంబ అభియాన్

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నారీ స్వశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమం డాక్టర్ కోటిరెడ్డి, ముఖ్యఅతిథిగా బిజెపి మండల మాజీ అధ్యక్షులు డి వీఎస్ రమణారెడ్డి(చిట్టిబాబు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ కోటిరెడ్డి సిబ్బందితో ఆధునిక యుగంలో మహిళలకు వస్తున్న వ్యాధులు వాటి నివారణ గూర్చి, సోదాహరణంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి అభియాన్ కార్యక్రమం ఈనెల 17వ నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళ తన ఆరోగ్యం కాపాడుకుంటామని, ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటామని, ఆరోగ్యమైన జీవనశైలిని అనుసరించేందుకు ఇతరులను కూడా ప్రోత్సహిస్తామని, ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన, ఆనందకరమైన కుటుంబాన్ని నిర్మించడంలో తన వంతు కృషి చేస్తామని సిబ్బందిచే నారి స్వశక్తి కుటుంబ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డోకి శీల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకలి కేకలు

- సమయానికి అందని మధ్యాహ్నం భోజనం
- హెచ్ఎం, వార్డెన్ తీరు బాధ్యత రాహిత్యం
- పరిస్థితిని పర్యవేక్షించిన డిడి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని డోకిశీల గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో రోజుకో వివాదాస్పదమైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. విద్యార్థులకు మంచి విద్యాబుద్దులు నేర్పించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే గిరిజన విద్యార్థుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తల్లిదండ్రులకు దూరంగా ఉండి, హాస్టల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులతో ఉపాధ్యాయులు వెట్టిచాకిరి పనులు చేయిస్తున్నారు. ముఖ్యంగా వంట వార్పు సమయాల్లో గిరిజన విద్యార్థులతోనే భోజనాలు తయారు చేయడం, వాటిని వండించడం ,వారితోనే పాఠశాలలో శుభ్రం చేయించడం నిత్యం ఇక్కడ దర్శనమిస్తుంది. అయితే సమయానికి గిరిజన విద్యార్థులకు అందించాల్సిన మధ్యన భోజనం, భోజన విరామ సమయం అయిపోతున్న గిరిపుత్రులకు అందలేదు. దీంతో ఒక విధంగా సహనం కోల్పోయిన గిరిజన విద్యార్థులు కొంతమంది ఆకలితోనే తరగతి గదులకు వెళ్లిపోయారు. మిగిలిన విద్యార్థులు ఎప్పుడు అన్నం పెడతారోనని తెలియక వారి వారి ఖాళీ భోజనం పళ్ళాలు పట్టుకొని క్యూ లైన్ లో వేచి ఎదురు చూశారు. సమయం దాటిపోతున్న మధ్యాహ్న భోజనం వంట వార్పు అవ్వకపోవడం విచారకరం.ఇంత జరుగుతున్న అక్కడే ఉన్నటువంటి హెచ్ఎం గానీ, వార్డెన్ గాని ఈ వ్యవహారంపై దృష్టి సారించకపోవడం చూస్తుంటే వారు ఎంత చిత్త శుద్ధిగా విధులు నిర్వహిస్తున్నారు అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం గిరిజన విద్య కోసం కోట్ల రూపాయలు కేటాయిస్తున్న క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు అధికారులు పర్యవేక్షణ లోపం మూలంగానే అమాయక గిరిజనులు ఆకలితో అలమటించి, అటు తల్లితండ్రులకు చెప్పుకోలేక ఇటు వారి కడుపు మంట తీర్చుకోలేక పస్తులు ఉంటున్నారు. అంతేకాకుండా అనేకమంది విద్యార్థులు ఎప్పటికప్పుడు ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలలో రోగాల బారిన పడుతున్న వారికి దేవుడే దిక్కు తప్ప రోగాలు నయం చేసే నాధుడే లేకపాయే .ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ గిరిజన విద్యార్థులకు మాత్రం ఆరోగ్యం చేయించి పోతుందని పలువురు విద్యార్థి సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. డోకి సేల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యాబుద్ధులు పక్కన పెడితే ఒకరిపై ఒకరు కత్తులు దువ్వడం, పెత్తనం సాగించడం, ఒకరిపై ఒకరు పై చేయి సాగించాలన్న ఉద్దేశంతోనే రోజువారి పాఠశాలలో అడుగుపెడుతున్నారు తప్ప విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతూగామన్న ఆలోచన మాత్రం ఇక్కడ ఉపాధ్యాయుల్లో కనిపించడం లేదు. గిరిజన విద్యార్థులకు సమయానికి మధ్యాహ్నం భోజనం అందలేదన్న ఘటన బయటకు రావడంతో దీనిపై క్షేత్రస్థాయి విచారణకు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణవేణి బుధవారం పాఠశాలలో సందర్శించారు. ఈమె సందర్శన ,పరిశీలన కూడా తూతూ మంత్రంగానే జరిగినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా వాస్తవ పరిస్థితులు తెలుసుకొనేందుకు ఉన్నత అధికారులు ఉపాధ్యాయులతో మంతనాలు చేయకుండా విద్యార్థులతో మమేకమైతే పరిస్థితి బహిర్గతమవుతుందన్నది వారివారి తల్లితండ్రుల అభిప్రాయం. ఇప్పటికైనా డోకి శీల విషయంలో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా

- చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళ
- పండగ వాతావరణంలో ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం
- ప్రమాణ సకారం చేయించిన పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పట్టాభిషేక ప్రమాణ స్వీకార కార్యక్రమం చౌడుపల్లి గ్రామ సమీప వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం పండగ వాతావరణం లో జరిగింది. తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఎంసీ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్‌గా నియమితులైన కిల్లో ఊర్మిళ, వైస్ చైర్మన్ రొబ్బా యశ్వంత్‌లతో పాటు మరో 14 మంది డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో మన్య ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో వైకాపాను నమ్మి 151 అసెంబ్లీ స్థానాలు అందిస్తే సంక్షేమం అంటూ ఆ ఐదేళ్ల వైకాపా పాలన సంక్షోభాన్ని సృష్టించిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఏడాదికాలంలోనే నెరవేర్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తరతరాలుగా రహదారి, రవాణా సౌకర్యాల సమస్యలతో సతమతమవుతున్న అంజలి శనివారం పంచాయతీ ప్రజల రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా నియమింపబడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార పట్టాభిషేక కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో ఉత్సాహభరితంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. చింతపల్లి, జి కే వీధి, కొయ్యూరు మండలాలకు సంబంధించిన ఈ పాలకమండలి తో వ్యవసాయ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెదేపా బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ మాట్లాడుతూ మన్య ప్రాంతా అభివృద్ధికి, గిరిజన ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రభుత్వం వైకాపా అన్నారు. ఇప్పటికైనా కూటమి పార్టీలకు చెందిన టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల వలె సమిష్టిగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం చౌడుపల్లి మార్కెట్ యార్డ్ నుంచి చింతపల్లి హనుమాన్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బొర్రా విజయ రాణి, పాడేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల పిఎసిఎస్ చైర్మన్‌లు డైరెక్టర్లు, స్థానిక సర్పంచ్ లలిత, గొందిపాకల, లోతుగెడ్డ సర్పంచ్లు సాగిన వరలక్ష్మి, చింతర్ల సునీల్, లోతుగెడ్డ, తమ్మంగుల ఎంపీటీసీ సభ్యులు పాంగి బాబురావు, కే అప్పారావు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు రీమల ఆనంద్, లక్కోజు నాగభూషణం, షేక్ ఖాసిం వల్లి, మధు, గొర్లె వీర వెంకట్, సుర్ల వీరేంద్ర కుమార్, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మూడు మండలాలకు చెందిన అభిమానులు పాల్గొన్నారు.

గోమంగి మండలం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి వినతి

పాంగి పాండురంగస్వామి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

విశాలాంధ్ర-పెదబయలు : గోమంగి మండలం ఏర్పాటు ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతం అభివృద్ధి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో కలెక్టర్‌కి బుధవారం వినతి ఇవ్వడం జరిగిందని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు చల్లంగి ఉమామహేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా పాంగి పాండురంగస్వామి, సల్లంగి ఉమామహేశ్వరరావు, పెదబయలు జెడ్పిటిసి సభ్యులు కూడా బొంజు బాబులు మాట్లాడుతూ: గోమంగిని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని, దశాబ్దాల కాలంగా ఉద్యమాలు నడిచిందని, గోమంగి మండలం ఏర్పడితే 17 పంచాయతీల విద్య, వైద్యం, రోడ్డు విద్యుత్, మారుమూల గ్రామ ఆదివాసులకు వారి వారి సమస్యలు పరిష్కరించటంలో సులభం అవుతుందని, మండల కేంద్రానికి వెళ్లాలంటే, సుమారు 50 నుంచి 70 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిన పరిస్థితి వస్తుందని, మండల కేంద్రానికి వెళ్లిన కూడా అధికారులతో పనులు జరగకపోతే మళ్లీ ఒక రోజు ఉండిపో వలసిన పరిస్థితి వస్తుందని, అదే గోమంగిని మండలంగా ఏర్పాటు, చేస్తే చుట్టుపక్కల పంచాయతీ ప్రజలకు, 5 నుండి 10 కిలోమీటర్లు దగ్గరవుతుందని ఏ పనులు చేసుకోవాలన్నా సులభంగా ఉంటుందని, అందుకే మండలం ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతాల అభివృద్ధి, కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెదబయలు కొమ్మా అనంత పద్మనాభం, ప్రధాన కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజ్, కూడ రాధాకృష్ణ, జంపరంగి తిరుపతిరావు, పోయిబా సతీష్, గంపరాయి రవి వర్మ, జే నాగేష్ కుమార్, టీ నీలకంఠం, కే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న పాడేరులో వైద్య కళాశాలపై ఆందోళన

- వైసిపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు మాజీ ఎంపీ జి మాధవి మాజీ ఎమ్మెల్యే కే.భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-కొయ్యూరు : జిల్లా కేంద్రమైన పాడేరులో ఈనెల 19 వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టే ఆందోళన కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అరకు మాజీ ఎంపీ జి మాధవి మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక విలేకరులతో కొయ్యూరులో వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదవాడికి సక్రమంగా వైద్యం అందాలని సంకల్పంతో జిల్లా కేంద్రమైన పాడేరులో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తే దానిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు చూస్తుందన్నారు. ఇదే జరిగితే పేదవాడికి గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షల తయారవుతుందని పేద వైద్య విద్యార్థులు లక్షల రూపాయలు కట్టి మైదాన ప్రాంతంలో వైద్య విద్యను అభ్యసించలేరని అన్నారు ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని న్ని చేపడుతున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో ఉన్న వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

రైతన్నలను వీడని యూరియా కష్టాలు

వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద యూరియ కోసం తప్పని ఇక్కట్లు

వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభజన విభాగం గొల్లపల్లి శివబాబు, రాష్ట్ర యువజన నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక : బుధవారం వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారి చింతూరు డివిజనల్ వ్యవసాయ శాఖ అధికారి కొంతమంది రైతులకు మాత్రమే యూరియా సరఫరా నిమిత్తం టోకెన్ లు ఇచ్చి వారికి మాత్రమే అరకొర సరఫరా చేసారు. యూరియా సరఫరా జరుగుతుందని రైతులు సమాచారం తెలుసుకోవడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు పెద్దఎత్తున రావడంతో మాకు టోకెన్లు కావాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని అడగగా టోకెన్లు అఅయిపోయాయని తెలియజేశారు. ఈ క్రమంలో రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు అక్కడకు చేరుకొని సంబంధిత శాఖ సిబ్బందితో మాట్లాడి మిగిలి ఉన్న యూరియా బ్యాగులను రైతులకు ఇప్పించారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు ఎటపాక మండలంలో అధికారక సమాచారం ప్రకారం యూరియా 4వేల బస్తాలు డిమాండ్ ఉండగా 400 బస్తాలు వచ్చాయని మిగిలి ఉన్నటువంటి యూరియా కొరత ప్రభుత్వం తక్షణమే తీర్చి రైతన్నల కష్టాలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు సమాచారం అందించాలని,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతన్నల కష్టాలు తీర్చడానికి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ యూరియా ఎరువుల పంపిణీ సక్రమంగా ప్రతి రైతుకు మండలంలో అందేట్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపాలని కోరారు.

స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరంలో నేత్ర వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలమేరకు కంటి సమస్యలు పరిష్కరించాలనే ధ్యేయంగా కంటి సమస్యలు వున్న వారికి కళ్ల జోళ్లు అందించడం, శస్త్ర చికిత్సలు చేయించడం లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు నేత్ర పరీక్షలు, వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ, దృష్టి దోషం వున్న వారికి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి కంటీ చూపు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడతామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. అలాగే ఈ కంటి వైద్య శిబిరంలలో కేటరాక్ట్ (అంతర కుసుమం) టేరిజియం (కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులకు పంపించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు జిల్లా అంధత్వ నివారణ అధికారి డా భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డా. వెంకటేష్, నేత్ర వైద్య అధికారులు కృష్ణారావు, శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతుగూడెం : మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ నఫియా సుల్తానా, డాక్టర్ అభిజ్ఞ ఆధ్వర్యంలో స్వస్థ నారి స్వశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మోతుగూడెం సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగినాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నఫియా సుల్తానా మరియు డాక్టర్ అభిజ్ఞ మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు ఒక బలమైన సత్యవంతమైన కుటుంబానికి పునాది వేస్తుందని, ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ధైర్యంగా శక్తివంతంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉండాలని, దీని ద్వారా మన దేశ భవిష్యత్తు ప్రశాంతంగా ఉంటుందని, సమతుల్య ఆహారం టీకాలు మానసిక సుబ్రత శారీరక దాదుత్యం వంటి ఆరగ్యకరమైన అలవాటులను రోజువారి జీవితంలో ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిపి, మధుమేహం,క్యాన్సర్ స్క్రీనింగ్, టీవీ స్క్రీనింగ్, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు, కొత్తగా నమోదైన గర్భవతులకు ఎం సి పి కార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్వాడి, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

చింతపల్లి జడ్పిటిసిని వైసీపీ నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-కొయ్యూరు : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్యను ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, అరకు మాజీ ఎంపీ జి మాధవి, పాడేరు మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి సోమవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య స్వగ్రామమైన మంప పంచాయతీ గంగవరంలో ని ఆయన స్వగృహంలో పరామర్శించి త్వరగా కోలుకొని యధావిధిగా పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రభుత్వ కార్యక్రమాలను పాల్గొవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షురాలు గాడి నాగమణి మాజీ జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి కొయ్యూరు మండల ఎంపీపీ బడుగు రమేష్ బాబు మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, జడ్పిటిసి వార నూకరాజు, చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, కొయ్యూరు వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసలి నాయుడు, మండల వైసీపీ పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ సర్పంచులు వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.ధర్మరావు బాధ్యతలు

విశాలాంధ్ర-ముంచింగిపుట్ : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.ధర్మరావు గురువారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు పరవాడ ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన ఆయనను ప్రభుత్వం ప్రమోషన్ కల్పిస్తూ ముంచంగిపుట్టు ఎంపీడీవోగా నియమించారని, ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సత్వరనమే అందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు బుధవారం సాయంత్రం 5 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అభినందనలు తెలియజేశారు.

19న 'చలో పాడేరు మెడికల్ కాలేజీ'ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అనంతగిరి : వైయస్సార్సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మెడికల్ కళాశాలలు వాటితో పాటు మరో 12 మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈనెల 19న చలో మెడికల్ కాలేజీలు పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి విజయవంతం చేయాలి. అరకులోయ శాసన సభ్యులు రేగం మత్స్యలింగం ఆదేశాలమేరకు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యువ నాయకులు రేగం చాణక్య ఆధ్వర్యంలో జరగనున్న చలో పాడేరు మెడికల్ కాలేజీ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పార్టీ మండల కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి శాంతియుతంగా మెడికల్ కళాశాలను బాహ్య ప్రపంచానికి చూపించే విధంగా నిర్వహించే కార్యక్రమానికి తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

జీవామృతాలు తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-బలిజిపేట : మండలం మిర్తివలస గ్రామంలో శ్రీశ్రీనివాస నేచురల్స్ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ వద్ద విజయనగరం, పార్వతిపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల నుండి వచ్చిన బిఆర్సి యజమానులకు ఏపిసిఎన్ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్‌లో భాగంగా పలుపత్ర ద్రావణం, బ్రహ్మాస్త్రం, ఎగ్ ఏమైనో యాసిడ్, చేపల ద్రావణం, జీవామృతాలు, వంటి ఇన్పుట్స్ను తయారుచేసి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ ప్రాజెక్ట్ మేనేజర్ మన్మోహన్ కాన్సాటంట్ పి.ప్రవీణకుమార్ ఎన్ఎఫ్ఏజీ అన్నపూర్ణ ట్రయినర్స్ రవికుమార్ పాపారావు మండల్ ఇంచార్జ్ లక్ష్మి తిరుపతిరావు, హెచ్‌పిఎం షాప్ ఒనర్స్ ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గంగవరం : బుధవారం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు గంగవరంలో హనుమాన్ జంక్షన్ వద్ద బిజెపి మండల అధ్యక్షులు పుట్టపల్లి చిన్న నీలాలమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి, ప్రత్యేక అతిథులుగా జాతీయ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోసూరి కాశీ విశ్వనాథరెడ్డి, రంపచోడ నియోజకవర్గం కన్వీనర్ ఈక బుల్లికొండలదొర పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చాలా ఆనందంగా ఉందని ఆయన కొనియాడారు మూడు దశాబ్దాలుగా ప్రధానమంత్రి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు, భారతీయ పరిపాలన సామర్ధ్యానికి నిదర్శనం దేశం కోసం నిరంతరం పరితపించే శ్రామికుడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని ఆయన అన్నారు. జాతీయ ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షులు కాశీ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మూడు దశాబ్దాలు ప్రధానమంత్రిగా చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారు భారతదేశ అగ్రగామి దేశాలతో సమానంగా పోటీ పడుతుందని ఆయన తెలియజేశారు.జిల్లా కన్వీనర్ బుల్లి కొండలు దొర మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర స్వయంసేవ సంఘ చేరారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు తర్వాత బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ జీ ప్రధానమంత్రి అయ్యారు. పేదలకు జనజీవన్ మిషన్ జన్ జన్ యోజన పీఎం ముద్ర లోన్, ఆర్టికల్ 370 రద్దు, స్వచ్ఛభారత్ ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు, ప్రతి పంచాయతీకి ఆర్థిక సంఘం నిధులు ఇచ్చారని ఇంకా ఇస్తూనే ఉన్నారని ప్రజలకు తెలియజేశారు అనంతరం మోడీది చిత్రపటం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు, స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు ఆసుపత్రి వద్దకు వెళ్లి బాలింతలకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ,ప్రధాన కార్యదర్శి అబ్బాయి రెడ్డి జిల్లా కార్యదర్శి భారతి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్ల దొర సొసైటీ డైరెక్టర్ నరమాల శ్రీను, మాజీ మండల అధ్యక్షులు సారపు పోతురాజు దొర, మాజీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి సూర్య చంద్ర, సీనియర్ నాయకులు కుంజం సత్యనారాయణమ్మ, సారపు పాపారావు, కుంచం ముత్యాలు దొర బీజేవైఎం అధ్యక్షులు కుంజం రమేష్ దొర, బిజెపి నాయకులు సారపు పావని, సారపు వెంకన్నదొర, కూటమి నాయకులు కుంజం సిద్దు కోసు బుల్లియమ్మ సత్యవతి సుధా వనవాసి శ్రీను బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

23

ఎటపాక : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా సేవపక్షోత్సవాలలో భాగంగా ఎటపాక మండలం బొజ్జిగుప్ప గ్రామంలో క్రీడా ప్రాంగణం, పాఠశాల ఆవరణంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తర్వాత మనదేశంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అగ్ర గ్రామీగా ఉంచుతూ భారత దేశం రక్షణకి పెద్దపీట వేస్తూ దేశ అభివృద్ధిలో తనదైన చెరగని ముద్ర వేసుకుంటూ ప్రపంచ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ భారతదేశం యొక్క ఘనత చాటిన మహోన్నతమైన వ్యక్తి మోడీ అని, ఇంకా స్వతంత్ర భారతదేశంలో స్వాతంత్రం దగ్గరనుంచి ఏ ప్రధానమంత్రి చేయనటువంటి పనులు అభివృద్ధి చేసి చూపించిన యుగపురుషుడు అని వారు కొనియాడారు. అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యాం ప్రసాద్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్‌కుమార్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేష్, సీనియర్ నాయకులు తుర్రం అశోక్, రాజశేఖర్, సోడే శేఖర్, మడివి శివ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : మండలంలో బిజెపి జిల్లా ఓబిసి మోర్చా

జనరల్ సెక్రటరీ కడుపు రాజేంద్ర, బొర్రా సూరిబాబు ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వడ్డీగూడెంకాలనీ పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి బిజెపి నాయకులు నోముల రామారావు, తుర్రం వెంకటనారాయణ, సోడి భానుచందర్, లొల్ల సుధాకర్, ముత్యాల నాగేశ్వరావు,టిడిపి నాయకులు బొర్రా నరసింహా రావు, ముత్యాల రామారావు, జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ముత్యాల చంద్రశేఖర్, ముత్యాల రమేష్, బొర్రా ఆది నారాయణ, కోట్ల అప్పాజీ, బురక కన్నారావు, పాయం రామారావు, జనసేన, నాయకులు ములకల సాయికృష్ణ, బాగుల అంజనరావు, ముంజపు సాయి పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి శుభాకాంక్షలు తెలిపారు.

ముంచింగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ముంచంగిపుట్టు మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆర్. నాగభూషణం అధ్యక్షతన మండల అధ్యక్షుడు కొర్ర సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులు ఒకరినొకరు పంచిపెట్టారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రెయ్యల మత్యరాజు, మండల అధ్యక్షుడు కొర్ర సుబ్బారావులు మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛభారత్, రక్తదానం శిభిరాలు, వైద్యశిభిరాలు, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు వంటి అనేక సేవా కార్యక్రమాలు జరగనున్నయని అన్నారు. 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వాడ్‌నగర్ గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ, చిన్నప్పటి నుంచే కష్టపడి ఎదిగి ఎనిమిదేళ్ల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్)తో పరిచయం ఏర్పడి, సేవా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం 1971లో పూర్తి స్థాయి కార్యకర్తగా ఆర్ఎస్ఎస్‌లో పనిచేసి 1985లో మోదీ బీజేపీలో చేరి క్రమంగా పార్టీ లోపల అగ్రస్థానాలకు ఎదిగి ప్రస్తుతం దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తున్న నాయకుడు మోదీ అని వారు అన్నారు. భవిష్యత్తులో నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో జీవించాలని కార్యకర్తలు, నేతలు ఆకాంక్సించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు డి.తిరుపతి, ఎం.సాధురం, ప్రధాన కార్యదర్శి కే నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ నారాయణ, కార్యదర్శి టీ. జయరాం సీనియర్ నాయకులు బి సిబ్బో ఎన్ సీతారాం సురేష్ కుమార్ అర్జున్ శ్రీను బాలన్నలతో పాటు అధిక కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపేటకాలనీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామంలో స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో డాక్టర్ నిరంజన్ కుమార్ యాదవ్, యూనిట్ ఆఫీసర్ సమ్మయ్య పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్త పోటు మధుమేహం నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ తదితర వ్యాధుల గురించి పరీక్షలను డాక్టర్ నిరంజన్‌కుమార్ యాదవ్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి పున్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామారావు, ఎంఎల్‌హెచ్‌పి ఉషారాణి, ఏఎన్ఎంలు భూబమ్మ, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఆశాలు రమణమ్మ మల్లమ్మ రామలక్ష్మి, జయ దుర్గ, సీత, ము త్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తున్నట్లు ఏఓ అవినాష్ తెలిపారు. పలుగ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా, గ్రోమోర్ కేంద్రం నుండి రైతులకు టోకెన్లు ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. బుదవారం బూర్జలో ఏఓ అవినాష్ దగ్గరుండి యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలి

విశాలాంధ్ర-సీలేరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం పట్ల జనసైనికులు దృష్టి సారించాలని జనసేన మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్దార్ధ్ మార్క్ అన్నారు. మండలంలోని దారకొండ, దుప్పిలవాడ పంచాయతీల్లో వలు గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలు పట్ల అధికారుల దృష్టిలోకి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జి.నేరెడుపల్లిలో కార్యకర్తలతో మాట్లాడి పార్టీ బలోపేతం గురించి చర్చించారు. ఈ సందర్భంగా గ్రామాములో మంచి నీటి సమస్య అధికంగా ఉందని, దీనిని పరిష్కరించాలని కోరగా, పంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్య తీసుకెళ్లగా తక్షణమే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు దాసు, కోటి, ధనుంజయ్, మాజీ సర్పంచి అల్లంకి రాజు, సొన్ను, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ సర్వే చేసి యూరియా మంజూరు చేయాలి

ప్రజా ప్రతినిధుల డిమాండ్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రామవరం గ్రామపంచాయతీలోని గ్రామాల ప్రజలకు పెద్దమట్టపల్లి గ్రామపంచాయతీలోని గుర్రంపేట నూతిగూడెం, రాజుపేట పంచాయతీ తోటపల్లి, శ్రీరామగిరి, జీడిగుప్ప గ్రామ పంచాయతీల గ్రామాల్లోని ప్రజలకు ముంపు ప్రాంతమని చెప్పి ఈక్రాప్ చేయాకుండా యూరియా, అన్నదాత సుఖీభవ ఇవ్వడం లేదని అధికారులు చెప్పడం సరైనది కాదు అని ఈనెల 21లోపు ఈ గ్రామాల రైతులకు భూములను ఈ క్రాప్ సర్వే చేసి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వకుంటే 22వ తేదీన మండల కేంద్రంలో మహా ధర్నా చేపడతామని మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచులు పత్రికా ముఖంగా బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మండల తహసీల్దార్, ఏవో అధికారులను కొన్ని గ్రామాలకు ఈ క్రాప్ చేయమని సంక్షేమ పథకాలు యూరియా ఇవ్వలే మని అంటున్నారు ఏమిటి అని అడగగా అవి ముంపులో ఉన్నాయి ముంపులో ఉన్న వాటికి ఇవ్వము అని అధికారులు సమాధానం చెప్పడం జరిగింది. దీనికి ప్రజా ప్రతినిధులు స్పందిస్తూ 2010లో ముంపులో ఉన్నట్లు చూయించి 6.30 ఎకరాల భూమి మినహాయించి నేటికీ ఆ రైతులకు భూమి నష్టపరిహారం ఇవ్వలేదని ఆ భూమిని నేటికీ రైతులు సాగు చేసుకుంటున్నారని ప్రభుత్వం వారు భూమి ఇవ్వకుండా ముంపులో ఉందన్న పేరుతో ఈక్రాప్ చేయకుంటే రైతులు పంట పండించడానికి అమ్ముకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను నిలదీశారు. దీనికి తోడు పంట పండించడానికి అవసరమైన ఎరువులు ఇవ్వలేమనడంసరైన పద్ధతి కాదని వెంటనే ఆ భూమికి భూమి ఇచ్చి నిర్వాసితులకు పునరావాసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించి సత్వరమే పంపించాలని లేదంటే నిర్వాసిత రైతులు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసి యూరియా తదితర ఎరువులు ఇవ్వాలని సభలోసభ్యులు ఆందోళన చేశారు. అయినా అధికారులు ఇవ్వడం కుదరదని సమాధానం ఇవ్వడంతో సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపీపీ కారం లక్ష్మి సర్పంచులు ఎంపీటీసీలు మీడియా ముఖంగా సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 21లోగా స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఆయా గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున మహాధర్న కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీలు బంధం విజయలక్ష్మి, పూనెం ప్రదీప్ కుమార్, రమాదేవిలు సర్పంచులు పులి సంతోష్‌కుమార్, పిట్టా రామారావు, పూనెం సరోజిని, సోడి నరసమ్మ, శారద, వెట్టి లక్ష్మి, సవలం మారయ్య తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌గా ముప్పన కేశవ్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండల సొసైటీ చైర్మన్‌గా ముప్పన కేశవ్ ప్రమాణస్వీకారం జయలక్ష్మి పంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయన కుటుంబ సభ్యులు సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి విజయభాస్కర్ హాజరయ్యారు తొలుత నూతన సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, ఎఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు,పార్టీ నాయకులు భారీ గజమాలతో ఎమ్మెల్యేని సత్కరించారు. అనంతరం సొసైటీ చైర్మన్‌గా ముప్పన కేశవ్ మెంబర్లు గా విషంశెట్టి చిట్టెమ్మ,మద్దేసు గంగయ్య ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముప్పన కేశవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ పదవి ద్వారా రైతుల శ్రేయోభివృద్ధికి పాటు పడాలని తెలిపారు పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని చెప్పారు నామినేటెడ్ పదవులు రంపచోడవరం నియోజకవర్గం నుండి అనేక మందికి ఇవ్వడం జరిగిందని తెలిపారు వివిధ గ్రామాలకు చెందిన తెదేపా, కూటమి నాయకులు ముప్పన కేశవ్‌ను దుస్సాలువాతో సన్మానించారు,పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు దంపతులను ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి దుస్సాలువాతో సన్మానించారు. ముప్పన కేశవ్ పదవతరగతి స్నేహితులైన పలువురు కేశవ్ దంపతులని గజ మాలతో సత్కరించి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు, రాజవొమ్మంగి పంచాయితీ సర్పంచ్ గొల్లపూడి రమణి,కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్,గొల్లపూడి పెద్దిరాజు,తాము సూరిబాబు, పాము అర్జున్, కనిగిరి రాంబాబు,నల్లా సత్తిబాబు,గట్టి మాణిక్యం,కేసిరెడ్డి శివ,ముప్పన సావిత్రి, బారంగి అనుదీప్,పెదిరెడ్ల సత్యనారాయణ, అద్దేపల్లి చిన్నారావు, జెట్టి మధు శేఖర్, చెక్కా లోవరాజు,లోకేష్,ముప్పన మోహన్ కుమార్, తీగల ప్రభ, కొరువాడ బాబురావు, సత్య సుందరం, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

తెదేపా మండల సమావేశంలో పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర-జి.మాడుగుల : సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పాడేరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు. మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ విశ్రాంతి మందిరంలో బుధవారం తెదేపా మండల అధ్యక్షులు వంతాల కొండలరావు అధ్యక్షతన నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పార్టీ పదవులు రాలేదని అధైర్య పడవద్దని, అందరిని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. ప్రజలతో మమేకమై పథకాలు ప్రజలందరికీ చేరే విదంగా చూడాలన్నారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలపై నాయకులు చర్చించారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తున్న సమయంలో స్థానిక నేతలకు, కార్యకర్తలకు కనీస సమాచారం ఇవ్వకపోవడం చోచనీయమన్నారు. ఇప్పటికే తెదేపా ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నార కాలం గడుస్తున్నప్పటికి తెదేపా నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని పలు పంచాయతీల నాయకులు, కార్యకర్తలు ఆవేదన వెళ్ళబుచ్చారు. మండల నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇచ్చేలా తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ లొంబోరి అప్పలరాజు, మండల అధ్యక్షులు వంతల కొండలరావు,ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్ర విజయరాణి, పాడేరు పిఏసీఎస్ అధ్యక్షులు బుజ్జి, డైరెక్టర్ కిముడు కళ్యాణం, డైరెక్టర్ కిముడు వెంకటరమణ , సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమిరెడ్డి నాగబ్బాయి, లగిసిపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, సీనియర్ నాయకులు కిడారి బింబాబు, పాటి బింబాబు, క్లస్టర్ ఇంచార్జిలు వంజరి చిరంజీవి నాయుడు, కోరాబు శ్రీనువాస నాయుడు,యూనిట్ ఇంచార్జీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా పిడియాల మోహన్‌రావు (విశాలాంధ్ర)
- ప్రధాన కార్యదర్శిగా ఏసుపాక రాంబాబు (సూర్య, సీవీర్)
- కోశాధికారిగా వసంతల రమేష్ (జనస్పందన) ఎన్నిక

పి.మోహన్‌రావు అధ్యక్షులు (విశాలాంధ్ర)

వై.రాంబాబు ప్రధాన కార్యదర్శి (CVR NEW

వి.రమేష్ కోశాధికారి(జనస్పందన)

విశాలాంధ్ర-ఎటపాక : మండల సీనియర్ పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రం, లక్ష్మిపురం గ్రామంలో ఎటపాక ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎటపాక ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులుగా కడియాల వెంకట్ (ఉదయ అక్షరం)వ్యవహరించగా, క్లబ్ అధ్యక్షులుగా పిడియాల మోహన్‌రావు (విశాలాంధ్ర), ప్రధాన కార్యదర్శిగా ఏసుపాక రాంబాబు (సీవీర్ టీవీ ఛానల్), కోశాధికారిగా వసంతల రమేష్ (జనస్పందన)ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షులుగా తూము రాజేష్(ప్రజావేదిక),సహాయ కార్యదర్శిగా కాకాని ప్రవీణ్(ప్రజావాదం)కొత్తపల్లి సంతోష్ కుమార్ (మనం దిన పత్రిక)గౌరవ సలహా దారులుగా వి పణి కుమార్ (గళం)తల్లూరి రమేష్(ప్రజా భూమి),ముదికొండ వెంకట్రావు (ప్రభ న్యూస్),రంభల కార్తీక్ (ఆంధ్ర పత్రిక) షారుఖ్ (మన వార్త)గాదె శ్రీనివాస్ శ్రీనివాస్ (మీ వార్త)మోదుకూరి ఆనంద్(వార్త బలం)బొడ్డు ఆనంద్(నేటి ధాత్రి)చల్ల శ్రీనివాస్ (సూర్య వెలుగు)తో సహా 16మందితో కమిటీ ఎన్నిక కాబడ్డారు.ఈ ఎన్నిక నేపథ్యంలో సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు. మండల రాజకీయ నాయకులు, ప్రముఖులు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-సాలూరు : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు స్థానిక వేద సమాజం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్ననాటి స్నేహితులు ఘనంగా సత్కరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. వేద సమాజం హైస్కూల్‌లో సాంఘిక శాస్త్రాన్ని బోధిస్తున్న క్రాలేటి రమణమ్మతోపాటు గత ఏడాది వరకు అదే స్కూల్లో పనిచేసి బదిలీపై మండలంలోని బోరబంద ఉన్నత పాఠశాలకు వెళ్లిన మండా పద్మజలు జిల్లా ఉత్తమ టీచర్ అవార్డునకు ఎంపికై రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, అప్పటి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డులను అందుకోవడం విదితమే. పై విషయాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం తమ స్కూల్ ఆవరణలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా తోటి ఉపాధ్యాయులు యిండుపూరి గున్నరాజు, శ్రీనివాసరావు, సత్యన్నారాయణ, పల్లి ఆనందరావు, జయంతి, కళ్యాణి, హరి చందనతో పాటు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తదుపరి రమణమ్మ బాల్య మిత్రులు ఏసీబీ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఉప్పాడ రవి ప్రకాష్ - ఐపిఎస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు నవీన్ కుమార్, న్యాయవాదులు మత్స చంద్రశేఖర్, మల్లూరు మోహన్ కుమార్, రిటైర్డ్ ఎల్ఐసీ సీనియర్ అసిస్టెంట్ పురిపండా శ్రీనివాస రావు, మండా చంద్ర, అవ్వా ఈశ్వరరావు, సత్యవరపు శ్రీనివాసరావు, సత్యప్రసాద్, యర్రా వెంకటలక్ష్మి, సింహాద్రి లీలావతి తదితరులు రమణమ్మతో పాటు పద్మజలను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా హెచ్ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ స్కూల్ ఉపాధ్యాయులు ఉత్తమ టీచర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఇది పాఠశాలకు గర్వకారణమన్నారు. గున్న రాజు మాట్లాడుతూ రమణమ్మ నిబద్ధతతో పని చేస్తారని, ఆమె అవార్డునకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. తదుపరి సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తోటి ఉపాధ్యాయుల సహకారాన్ని మరువ లేమన్నారు. వారి సహాయ, సహకారాలతోనే తమకు అవార్డులు వచ్చాయన్నారు.

లయన్స్ క్లబ్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా దేవశిల్పి విశ్వకర్మ పేరుగాంచారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమేకాదని, కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ ఆదర్శమన్నారు. విశ్వకర్మను నిర్మాణ శాస్త్రానికి సృష్టికర్తగా, (ఆర్కిటెక్చర్) ఆద్యుడిగా భావిస్తారని, ఆయన దేవతల కోసం స్వర్గలోకం, ద్వారకా నగరం, ఇంద్రప్రస్థ వంటి అద్భుతమైన నిర్మాణాలను సృష్టించారన్నారు. అంతేకాకుండా, దేవతల ఆయుధాలైన వజ్రాయుధంతో సహా అనేక శిల్పాలను ఆయన రూపొందించారన్నారు. విశ్వకర్మ జయంతి అనేది కేవలం ఒక పండుగ మాత్రమేకాదని,అది శ్రమకు, సృజనాత్మకతకు ఉన్న విలువను గుర్తు చేసే ఒక ఆదర్శమన్నారు. చేతి వృత్తుల కళాకారులు, ఇంజనీర్లు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు వంటి వారందరికీ విశ్వకర్మ స్ఫూర్తినిస్తారన్నారు. ఈసందర్భంగా పులిహొర పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి వెంకటనాయుడు సభ్యులు డాక్టర్ రామ్మోహనరావు, డాక్టర్ యాళ్ల వివేక్, డాక్టర్ భోగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల విచారణ

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రింతాడ పంచాయతీ రింతాడ గ్రామంలో 1/70 యాక్టుట్టాన్ని ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ సిబ్బంది విచారణ చేపట్టారు. మండల సర్వేయర్,రెవెన్యూ అధికారి (వీఆర్వో) కృష్ణారావు, ఆర్.ఐ.ఓ.,సర్వేయర్ విచారణ చేపట్టి గ్రామకంతం భూములపై ఎటువంటి నిర్మాణాలు చేపట్ట రాదని 1/70 చట్టాన్ని ఉల్లంఘించరాదని తగు చర్యల నిమిత్తం అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వారు అక్రమ నిర్మాణదారులపై హెచ్చరించారు.ఒకవేళ అక్రమ కట్టడాలు నిర్మించిన, కట్టడాలను వెంటనే కూల్చి వేయటం జరుగుతుందని వివరించారు.రెవెన్యూ మరియు గ్రామ కంతం భూములను సర్వే చేసి ప్రభుత్వానికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనివలన ఎటువంటి అమ్మకాలు కొనుగోలు జరగకుండా నియంత్రిస్తామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో 11 కెవి సంబర ఫీడర్ చెట్టు కొమ్మలు కొట్టడం వలన ఉదయం 9 గం. ల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పార్వతీపురం మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే గోపాలరావు నాయుడు వెల్లడించారు. కవిరిపల్లి తోటవలస, నాయుడువలస సన్యాసిరాజపురం, చిన్న బంటు మక్కువ, పెద్ద బంటు మక్కువ,అంటీవలస, పుల్లేరువలస గ్రామాల లో విద్యుత్కు అంతరాయం కలగనుంది.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-చింతపల్లి : మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరిలు అన్నారు. ఈ మేరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతపల్లి సచివాలయం-2 లో (చిన్నగెడ్డ గ్రామం) స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్‌పిఏ) ప్రత్యేక వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారులు డాక్టర్ కే సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరి లతోపాటు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు దాసరి దారలక్ష్మి, చింతాడ జయలక్ష్మిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలను, వైద్యాధికారుల దృష్టికి తీసుకు వచ్చి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో వివిధ రకాల అనారోగ్య పరిస్థితులపై మహిళలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో గర్భాశయ సమస్యలు, అధిక రక్తపోటు మరియు డయాబెటిస్ మెల్లిటస్ కోసం స్క్రీనింగ్ పరీక్షలు, గర్భిణీల నమోదు, వ్యాధి నిరోధక టీకాల సేవలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, క్షయవ్యాధి నిర్ధారణ కోసం కఫం నమూనాల సేకరణ మరియు పరీక్ష, పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అలవాట్లపై మహిళలకు ఈసందర్భంగా వారు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆర్‌వి నగర్ యం.పి.హెచ్.ఇ.ఓ. జాన్సన్, మండల టి.బి. సూపర్వైజర్ ప్రసాద్, యస్.టి.యల్. యస్. గౌరి, యం.యల్. హెచ్.పి/సి హెచ్ ఓ లు, హెల్త్ అసిస్టెంట్ లు కే ఎన్ ఎస్ నెహ్రూ, సత్యారావు, ఏ.యన్.యం.లు వరలక్ష్మి, నాగరత్నం, పద్మ, రమణమ్మ, ఆశా కార్యకర్తలు, సి.హెచ్.డబ్ల్యు లతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్" మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ పాల్గొని ప్రతిష్టా త్మకంగా ఆవిష్కరిం చిన కార్యా క్రమంలో బాగంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర రావు నాయుడు చేతుల మీదుగా ప్రారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.హెచ్.సి పరిధిలో ఈనెల 17 నుండి అక్టోబ ర్ 2 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పరిధి కేంద్రాల లో సిద్దం చేసిన ముందస్తు ప్రణాళికల ఆదారంగా ఈ వైద్య శిభిరాల ద్వార మహిళలకు సమయానుకూల వైద్య సేవలు,అవగాహన కార్యక్ర మాలు, పోషకాహార సలహాలు, గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందిం చడం జరగనున్న గాని ఆయన అన్నారు. అత్యవసర వైద్యం అవ సరమైనవారికి రెఫరల్ సేవల ద్వార ఉన్నత ఆసుపత్రులలో చేర్పించి మెరుగైన వైద్యం అందించడం జరుగునని ఆయన అన్నారు. కావున మహిళలు, బాలికలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తమ ఆరోగ్య పరిస్థితి ముందుగానే తెలుసుకొని అవసర మైన చికిత్సలు పొందాలని ఆయన తెలిపారు."స్వస్త్ నారి- సశక్త్ పరివా ర్ అభియాన్" కార్యాక్రమం ద్వార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ఉన్న 18 సంవత్సరాల పైబడిన మహిళలకు సాధారణ క్యాన్సర్లు, జీవన శైలి వ్యాధులపై స్క్రీనింగ్, గుండె జబ్బులు, మధు మేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల పరీక్షలు, అవసరమైన చికిత్స ,రెఫరల్ సేవ లు, మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనత గుర్తింపు, తగిన చికిత్స, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, పోషకాహారం పై కౌన్సిలింగ్, కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు, అవసరమైన చికిత్స, మాతా%-%శిశు కార్డులు అందజేత, పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తింపు, చికిత్స, పిల్లలు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు, యుక్తవయసు బాలికలకు బహిష్టు పరిశు భ్రతపై అవగాహన, కల్పించాలన్నారు. రక్తదాన శిబిరాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డుల అందజేత, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం ఛి రోగులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడ%శీ% జరగ నున్నదని ఆయన తెలిపారు. అనంతరం పి.హెచ్.సి వైద్యాధికారు లు, వైద్య సిబ్బంది చేత ప్రతిజ్ఞ ఆయన చేయించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రోగ్రమ్ అధికారి బి కమలాకర్ బట్టు, పి.హెచ్.సి వైద్యా ధికారి డా. సి.హెచ్ బి వి శ్రీ లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాల యం వైద్యాధికారి డా. అఖిల్ వెంకటేశ్వర్లు, యం.ఓ. డి.టి.సి డా. సూర్య నారాయణమ్మ, యూ విన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రసన్న దత్త, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, స్థానిక వైద్యాధికారిణి డా. జి సౌజన్య వైద్య సిబ్బంది, టి.బి ప్రోగ్రాం సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా ఉచిత వైద్య సేవలు

పార్వతీపురం : స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా జిల్లాలోని మహిళలందరికీ ఉచిత వైద్య సేవలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ప్రజా సామాన్య వైద్య ఆరోగ్యశాల ప్రాంగణంలో ఏర్పాటు స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నేటి నుండి అక్టోబర్ 2 వరకూ ఈ ఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. మహిళలే సమాజానికి పునాదులని, వారి ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని తెలిపారు. ప్రతీ మహిళా తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే అనారోగ్య సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకుంటారని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే అనవసర ఖర్చులు తగ్గుతాయని, తద్వారా డబ్బులు ఆదా అవుతుందని సూచించారు. అక్టోబర్ 2 వరకూ జరిగే ఈ వైద్య సేవలలో మహిళలకు అన్ని టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మందులు కూడా ఉచితంగానే ఇస్తామన్నారు. ప్రతీ ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవాలని కోరారు. ప్రతీ మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఈ స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.యశ్వంత్ రెడ్డి,సబ్ కలెక్టరు ఆర్.వైశాలి, అడిషనల్ ఎస్.పి అంకిత సురానా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.భాస్కర రావు, జి.నాగభూషణ రావు డి.సి.హెచ్ .ఎస్,రాష్ట్ర నోడల్ అధికారి డా. గీతా పద్మజ, మహిళా శిశు సంక్షేమ అధికారి డా. టి.కనకదుర్గ, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.శ్రీనివాస రావు,మున్సిపల్ చైర్మన్ జి.గౌరీశ్వరి, మండలాధ్యక్షులు మజ్జి శోభారాణి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగశివజ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : శిల్పకళ, వాస్తు శాస్త్రం, యంత్ర సాంకేతికానికి ప్రతీక అయిన దేవశిల్పి శ్రీవిశ్వకర్మ జయంతి సందర్భంగాజిల్లా ఎస్పీఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకుజిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాల వేసిపుష్పగుచ్చాలతో ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారని అన్నారు. కృష్ణుడు పాలించిన ద్వారకానగరం వంటి పలు నగరాలు నిర్మించినట్లుగా పురాణాల్లో ఉన్నాయని, విశ్వకర్మ గురించి విస్తృతమైన విషయాలను పంచుకున్నారు. విశ్వకర్మ భగవానుడు కేవలం దేవతల శిల్పి మాత్రమే కాదు, కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలోఏఆర్ ఆర్ఐలు రాంబాబు, నాయుడు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పి-సూపరింటెండెంట్ శంకర రావు, ఎస్పీ, డిసిఆర్బి, సిబ్బంది పాల్గొన్నారు.

మండల సమస్యలపై సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు మండల కేంద్రం రేఖ పల్లి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన మండల సమస్యలపై సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో మండలంలో నెలకొన్న సమస్యలపై వివిధ శాఖల అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. ఈ మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధ్యక్షులు సమక్షంలో వివరించడం జరిగినది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రతి సర్వసభ్య సమావేశంలో మండల లెవల్ అధికారులు అందరూ హాజరయ్యి ప్రజా సమస్యలను తెలుసుకుని అటువంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి ఇమ్మానియేల్, తహసిల్దార్ వై సరస్వతి, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-జీకే విధి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు గూడెం కొత్తవీధి మండలం. కొత్త వెదురుపల్లి మోడల్ ప్రైమరీ ప్రాథమికపాఠశాలలో గూడెం కొత్త వీధి బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు నోట్స్‌లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈనెల 17 తారీకు నుండి అక్టోబర్ రెండు వరకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు బిజెపి మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్. అల్లూరి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ (జీకే వీధి ఎంపీటీసీ) రీమల రాజేశ్వరి. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జికె వీధి బిజెపి మండల నాయకులు. రీమాల పాల్, దేవరపల్లి చిన్నబ్బాయి. శోభ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరేష్‌దేవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కురుపాం : తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి, కురుపాం యువరాజు వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ జన్మదిన వేడుకలు బుధవారం కురుపాంలో ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాలులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం తెలుగు దేశం పార్టి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలోను, వీరేష్ చంద్రదేవ్ నివాసంలోనూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప దేవాలయంలో మహా అన్న ప్రసాద వితరణ వందల మందికి చేపట్టారు. వీరేష్ దేవ్ కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్నారు. కురుపాం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఫోన్ ద్వారా వీరేష్ శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో గాలికుంటు టీకాలు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గుజ్జువాయి, ధూళికుప్ప, తెన్నుఖర్జ తదితర గిరిజన గ్రామాల్లో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్య అధికారి కె.శైలజ ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందుగా టీకాలు వేయించుకోవాలని పాడి రైతులకు సూచించారు. అనంతరం వర్షాకాలంలో కోళ్లు, గొర్రెల సంరక్షణ చర్యలు, జాగత్తలను వివరించారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంటు అఖిలేష్, పశుసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొండెంఖల్‌లో ప్రారంభమైన విశ్వఖర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కురుపాం : విశ్వఖర్మ జయంతి వేడుకలు మండలంలోని మొండెంఖల్‌లో ఘనంగా బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు చింతాడ ప్రసాదరావు, రవి మాట్లాడుతూ ఈ వేడుకలు మూడు రోజులు పాల్గొన్నారు. నిర్వహిస్తున్న మని తెలిపారు. మొదటి రోజు కళశ పూజ, మండపపూజ, ఆవాహన పూజ నిర్వహించామని తెలిపారు. పరిశర ప్రాంతం భక్తులు విశ్వఖర్మను దర్శించుకోవాలని సూచించారు.

'రణబేరి జాత'లో రాష్ట్ర కమిటీకి మండల యుటిఎఫ్ స్వాగతం

విశాలాంధ్ర-అనంతగిరి : జాతాలో భాగంగా అల్లూరి జిల్లా, ముఖ కేంద్రం అనంతగిరి మండలం, చిలకల గడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధాన ద్వారం వద్ద రాష్ట్ర కమిటీ నాయకులైన రెడ్డి మోహన్ రావు, ఎస్ కిషోర్, పూర్వ మహిళ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయగౌరీని అనంతగిరి మండల యుటిఎఫ్ కామ్రేడ్స్, జిల్లా కార్యదర్శి రణభేరి జాతకు స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డీస్ మోహన్ రావు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ యుటిఎఫ్ యఫ్)రాష్ట్ర నాయకత్వం రణబేరి కార్యక్రమంలో భాగంగా తేది 15-09-2025 నుండి 19-09-2025 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 5 దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమనికి సిద్ధంచేసి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో సమస్యలపై ఉద్యమించాల్సిన సమయం అసన్నమైంది. ప్రభుత్వం ఏర్పడి15 నెలలు గడిచిన ఏఒక్క సమస్యకు చేప్పుకొద్గగ పరిస్కారం లభించలేదు. మరో వైపు ఉద్యోగ ఉపాధ్యాయులపై ప్రభుత్వాది నేతల మాటలో కనిపించే ప్రేమ చేతలో కనిపించటలేదు. 12వ పిఆర్‌సి

కమీషనర్ రాజీనామ చేసి 15నెలలు గడిచిన మరొకరిని నియమించలేదు. ఈ కాలంలో కనీసం ఒక డీఏ కూడా ఇవ్వలేదు. ఇక వేలాది కోట్లుగా పేరకుపోయిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియదు. సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్ మార్చేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. సత్వరమే పరిష్కరించాపోతే తీవ్ర రూపంచేసి ఉద్యమిస్తామని తెలియజేసారు. ఈకార్యక్రమంలో అనంతగిరి మండల యుటిఎఫ్ కామ్రేడ్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో డోలీ మోతలు ఉండరాదు

జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ఎక్కడా డోలీ మోతలు ఉండరాదని, వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా వైద్య ఆరోగ్య శాఖను సమీక్షిస్తూ అంబులెన్సు సర్వీస్ సేవలు అందుబాటులో ఉండాలన్నారు. కేపీఐ డాష్ బోర్డు తరచూ మోనటరింగ్ చేయాలని, గర్భిణీ స్త్రీల నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. బాల్య వివాహాలను నివారించాలని, వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయి పర్యటనలకు తరచూ వెళ్ళాలని ఆదేశించారు. గిరి శిఖర గ్రామాల్లోకి వైద్య సేవలు అందివ్వాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లో డోలీ మోతలు ఉండకూడదని, రక్తహీనతను తగ్గించాలని సూచించారు. మలేరియా కేసులు తగ్గించాలని, వైద్య పరికరాలు, మెడిసిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థల లక్ష్యాలు, ప్రగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్ నిర్దేశించిన గడువులోగా ప్రగతిని సాధించాలని ఆదేశించారు. ఈసమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి జి.నాగభూషణరావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నాగ శివ జ్యోతి, ప్రోగ్రాం అధికారులు డా. ఎం.వినోద్ కుమార్, పి.జగన్మోహనరావు, డిఆర్డిఏ, డ్వామా పీడీలు ఎం. సుధారాణి, కె.రామచంద్రరావు, డ్రగ్ కంట్రోల్ అధికారి, జిల్లా మెడికల్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లితండ్రుల చెంతకు ఇంటర్ విద్యార్థిని

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఒరిస్సా రాష్ట్రం రాయగడ ప్రాంతానికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఇంటి నుంచి పారిపోయి ఆత్మహత్య చేసుకోవాలన్న ప్రయత్నంలో ఉండగా ఆమె ప్రవర్తన పై అనుమానం వచ్చిన పోలీసులు విచారించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. రూరల్ ఎస్సై సంతోషి తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్మీడియట్లో ఫెయిల్ కావడంతో కుటుంబీకులు తల్లితండ్రులు ఏమైనా అంటారన్న భయం తో విద్యార్థిని లిజియా నాయక్ ఇంటి నుంచి పారిపోయి పట్టణములోని ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో అనుమాన స్పదంగా సంచరించింది. విషయం తెలుసుకున్న ప్రజలు, ఆమె ప్రవర్తనపై అనుమానంతో ఇటు పోలీసులకు అటు వన్ స్టాప్ సెంటర్ నిర్వాహకులకు సమాచారం ఇచ్చారు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు ఆమెను సున్నితంగా విచారించగా ఆమె పూర్తిగా ఒరియా భాష మాట్లాడడంతో ఒక విధంగా సమస్య పరిష్కారం జఠిలమైంది. చివరకు ఒరియా భాష తెలిసిన వారిని సహాయం కోరి పూర్తి వివరాలను లిజియా నాయక్ నుంచి సేకరించారు. ఇంటర్మీడియట్

పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతోనే ఇంటి నుంచి పారిపోయి ఆత్మహత్య చేసుకోవాలని భావించానని చెప్పడంతో ఆమె తల్లిదండ్రుల యొక్క ఫోన్ నెంబర్ను సేకరించి వారికి సమాచారాన్ని చేరవేశారు. దీంతో ఇంటర్ విద్యార్థిని తల్లిదండ్రులు స్థానిక వన్ స్టాప్ సెంటర్ కు వచ్చి తమ కూతుర్ని క్షేమంగా తమ ఇంటికి తమ వెంట తీసుకువెళ్లారు. ఒక్కసారిగా ఈ సంఘటన పట్టణంలో బుధవారం చర్చనీయాంశం అయింది. ఈ విషయంలో పోలీసులు, వన్ స్టాప్ నిర్వాహకులు చేసిన ప్రయత్నాలు అభినందనీయం.

మండల సమావేశంలో ఎరువుల కొరతపై ప్రజాప్రతినిధులు ఏకరువు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం ఐటిడిఎ వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వ్యవసాయంకు సంబంధించి ఎరువులు సకాలంలో అందించక పోవడంతో వ్యవసాయ పంటల నష్టం

వాటిల్లిన పరిస్థితి ఏర్పడిందని సభ్యులు ఏకరువు పెడుతూ వ్యవసాయ అధికారిని వాహిణి ని ప్రశ్నించారు. రెండు రోజుల్లో పోచ్చు స్థాయిలో ఎరువులు సప్లై చేయడం జరుగుతుందని సభ్యులకు వ్యవసాయ అధికారిని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ బిల్లులు సకాలంలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీబీ మిస్రో, తాసిల్దార్ శ్రీకన్య, డిఈ నాగభూషణ్, వీఆర్ ఏఈ కిరణ్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురైన బాలిక

విశాలాంధ్ర-జి కె వీధి : గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస పంచాయతీ బొంతువలస గ్రామంలో ఐదవ తరగతి చదువుకుంటున్న మర్రి కవి(11 సం) తన ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు తెల్లవారుజాము మూడు గంటల ప్రాంతంలో పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థకు గురైన పాపకు తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రాణాలు కాపాడేందుకు ఫీడర్ అంబులెన్స్‌కి సమాచారం అందించి పీడర్ అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గం మధ్యలోనే పీడర్ అంబులెన్స్ మరమ్మతుకు గురైతే గ్రామస్తులు మరో బైక్ ఏర్పాటు చేసి పెదవలస ఆసుపత్రికి చేరేలోగే పాప మృతిచెందిన ఘటన పలువురిని కలచివేసింది. గ్రామస్తులు తల్లిదండ్రులు బోరున విలిపిస్తూ కన్నీరు మున్నేరయ్యారు.ఆ గ్రామమైన బొంతు వలసలో తీవ్ర విషాద సాయలు నెలకొన్నాయి.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాయింట్

కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారని అన్నారు. కృష్ణుడు పాలించిన ద్వారకానగరం వంటి పలు నగరాలు నిర్మించినట్లుగా పురాణాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈరోజు విశ్వకర్మలాంటి మహనీయుని స్మరించుకుని పూజించుకోవడం మన అదృష్టమని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అప్పన్న, విశ్వకర్మ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీకే విధి ఎంపీడీవోగా రమణబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవోగా బిహెచ్ వి రమణబాబు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి బాధ్యతలు ఆయన స్వీకరించారు. ఈయన నర్సీపట్నం మండల పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదోన్నతపై జీకే విధికి బదిలీపై వచ్చారు. అనంతరం ఎంపీడీవో సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.